కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

నర్సాపూర్, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి బుధవారం ఆయన నివాసంలో కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు

పాపన్నపేట, జూలై 24: పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని విద్యుత్ అధికారులు అనే శీర్షికన ఈ నెల 21న నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నాగాసాన్‌పల్లి వైపు నుంచి ఏడుపాయలకు వెళ్లే దారిలో 11 కేవీ విద్యుత్ స్తంభం విరిగిపోయి, ప్రమాదకరంగా మారింది. బుధవారం స్తంభాన్ని తొలిగించి నూతన స్తంభం ఏర్పాటు చేశారు.

కలుపుకొచ్చినా కానరాని రైతు భరోసా

శాసనమండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మండలిలో ఎమ్మెల్సీ

మెదక్, జూలై 24 (నమస్తే తెలంగాణ): పం ట కలుపుకొచ్చినా రైతు భరోసా కానరావడం లేదని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శాసనమండలిలో ఆయన ప్రసంగిస్తూ రైతు భరోసా (రైతు బంధు) పథకాన్ని పెట్టుబడి సాయం కింద గత ప్రభుత్వం పంట పనులు మొదలు కాక ముందే రైతుల ఖాతాల్లో జమ అయ్యేదని, కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకానికి శ్రీకారం చుట్టినా, విధివిధానాల పేరిట కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పంటకు రైతుభరోసా ఇవ్వాలనుకున్నారా? లేదా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పథకానికి సంబంధించిన సలహాలు, సూచనలు తీసుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు.

పేట దవాఖానకు కాయకల్ప బృందం

ప్రభుత్వ దవాఖాన పరిసరాలను పరిశీలిస్తున్న కాయకల్ప బృందం

రామాయంపేట, జూలై 24: ప్రభుత్వ దవా ఖాన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లని కాయకల్ప బృందం సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్ సూచించారు. బుధవారం రామాయంపేట ప్రభుత్వ కమ్యూనిటీ దవా ఖానలో హెర్బల్ పార్కు, పేషంట్ల గదులు, ల్యాబ్ తదితర వాటిని కాయకల్ప బృందం సభ్యులు సందర్శించి, పరిసరాలు బాగున్నా యని లింబాద్రికి తెలిపారు. హెర్బల్ పార్కు ను సందర్శించిన బృందం వివిధ రకాల మొ క్కలు పరిశీలించారు. వైద్య బృందం రేవతి, విజయ్‌రెడ్డి, ప్రదీప్, సుకేశిని ఉన్నారు.

అనుమతుల్లేని పాఠశాల సీజ్

పాఠశాలను సీజ్‌చేసిన ఎంఈవో

కొల్చారం, జూలై 24: కొల్చారంలో అనుమ తులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠ శాలను ఎంఈవో నీలకంఠం బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొల్చారంలో నిర్వహిస్తున్న 'లేక్‌వ్యు టాలెంట్' ఇంగ్లిష్ మీడియం పాఠశాల కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి వివ రాలు యూడైస్‌లో నమోదు చేయాలని, దీంతో విద్యార్థికి శాశ్వత విద్యా సంఖ్య తప్ప నిసరి అన్నారు. కాగా లేక్‌వ్యుటాలెంట్ పాఠ శాలకు యుడైస్ కోడ్ లేదన్నారు. నవంబ ర్‌లో డీఈవో సందర్శించి, సరైన వసతులు, ప్రభుత్వ గుర్తింపులేని కారణంగా నోటీసులు ఇచ్చామన్నారు. గుర్తింపు పొందాలని సూచిం చినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం వహించ డంతో సీజ్ చేశామన్నారు. ఆయనతో సీఆర్‌పీ సాయికుమార్, కంప్యూటర్ ఆపరేటర్ రాజేశ్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నా

- మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు చెక్‌ను అందజేస్తున్న కంటారెడ్డి

రామాయంపేట, జూలై 24: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండు సున్నా ఇచ్చారని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరు పతిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మహి ళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ఫ్యూరీఫైడ్ వాటర్ కోసం రూ.70 వేల చెక్కు అందజేశా రు. ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.25 వేల నగదు అందజేశారు. అనంతరం పార్టీ క్యాం పు కార్యాలయంలో మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్‌చేసి స్వీట్లు పంచారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, నాయకుడు సరాఫ్ యాదగి రి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, బొర్ర అనిల్, కొండల్‌రెడ్డి, ద త్తు, రొయ్యలహరి, సిద్దిరాంరెడ్డి పాల్గొన్నారు.

షాబాద్ తండా భూవివాదంపై విచారణ

అల్లాదుర్గం, జూలై 24: టేక్మాల్ మండలో ని షాబాద్‌లో భూ వివాదంపై అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, టేక్మాల్ ఎస్సై మురళి, డి ప్యూటీ తహసీల్దార్ కిశోర్ కుమార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి విచారించారు. 86 సర్వే నెంబర్‌లో 360 ఎకరాల పోడు భూమిలో కొంతమంది గిరిజనులు కొంతకాలంగా వ్య వసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో కొంత కాలంగా వారికి భూ వివాదం నెలకొన్నది. మూడు రోజుల క్రితం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి, ఒకరిపై ఒకరు దాడులు చేసు కున్నారు. ఎస్సైకి ఫిర్యాదు చేయడంతో బుధ వారం క్షేత్రస్థాయిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు పర్యటించి విచారణ చేపట్టారు. భూ వివాదం పరిష్కారమయ్యే వరకు ఎవ రూ భూమిలోకి రావద్దని ఆదేశించారు. గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో వివాదంపై చర్చలు జరుపుకోవాలని సీఐ, రెవె న్యూ అధి కారులు సూచించారు. సీఐ వెంట ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏఎస్సై తుక్కయ్య ఉన్నారు.

విచారణ చేపడుతున్న సీఐ రేణుకారెడ్డి

ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

రేగోడ్: కేటీఆర్ పుటిన రోజు వేడుకల్లో పార్టీ శ్రేణులు

రామాయంపేటలో కేటీఆర్ పుట్టిన రోజు సంబురాలు

తూప్రాన్: విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న కేటీఆర్

★ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

★ కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచుకున్న కార్యకర్తలు

★ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ల్యాప్‌టాప్ బహూకరణ

తూప్రాన్/రేగోడ్, జూలై 24: రేగోడ్ మండల కేంద్రంలో బీఆ ర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కేటీఆర్ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారన్నారు. ఏమైన కష్టం వ చ్చిన వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. రెండు లక్షల పంట రుణమాఫీని ప్రతిరైతుకు అందించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు బడ్జెట్ కేటాయించక పోవడంతో తెలంగాణ ఎంపీలందరూ రాజీనామా చేయాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

తూప్రాన్‌లో..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సంద ర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా తూప్రాన్‌కు చెందిన విద్యా ర్థిని చెలిమెల మమతకు తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పాటిమీది జగన్మోహన్ రావు, కేటీఆర్ ల్యాప్‌టాప్ బహూకరించారు. ఇంటర్‌లో 979 మార్కులతో రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధిం చి, జేఈఈ మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్నది.

రైతులకు భూమికి భూమి ఇవ్వడం సాధ్యపడదు

- కలెక్టర్ రాహుల్‌రాజ్

జక్కపల్లిలో స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్, జూలై 24: భూమికి భూమి ఇవ్వాలనే విధానం చట్టంలో లేదని, అది సాధ్యపడదని కలెక్టర్ రాహుల్‌రాజ్ రైతు లకు సూచించారు. బుధవారం నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యా లయంలో రీజనల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న నర్సాపూర్ మండలంలోని చిన్నచింతకుంట, శివ్వంపేట్ మండలంలోని రత్నాపూర్ గ్రామాల రైతులతో కలెక్టర్, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఆర్ఆర్ఆర్ భూముల పరి హారంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతామ న్నారు. అలైన్‌మెంట్ మార్పు విషయంలో రైతులు అడగగా ఎట్టి పరిస్థితుల్లోనూ మారదని, ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ రేటు సవరిస్తామని, దీంతో రైతులకు సరైన పరిహారం లభిస్తుందన్నారు. ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి, ప్రభుత్వ భూమికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలె క్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని జక్కపల్లిలో కలెక్టర్, ఆర్డీవో, సంబంధిత అధికారులు పర్యటించారు. అన్ని జిల్లాల్లోని నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు, ఆ మేరకు స్థల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్ని సంక్షేమ శాఖల విద్యార్థులకు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మిస్తే బేధ భావన అభిప్రాయం పోతుందన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

■ ప్రజల భద్రతకు క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు

■ ఆశ, భయంతో నేరాలకు గురవుతున్నారు

■ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్న పోలీస్ సిబ్బంది

మెదక్ అర్బన్, జూలై 24: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అ గాహన కలిగి ఉండాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకర్లు కూడా తమ ఖాతాదారు లకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఓటీపీలు ఎవరికిపడితే వారికి ఇవ్వకుండా జాగ్రత్తపడేలా చూసే బాధ్యత బ్యాంకర్లపై ఉంటుం దన్నారు. నేరాలు కొత్తపుంతలు తొక్కుతున్నాయని బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది తమ ఖాతాదారులను అప్రమత్తం చేయా లని సూచించారు. సైబర్ మోసగాళ్లు ప్రభుత్వ పథకాల పేరుతో కాల్స్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఇటీవల తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సైబర్ నేరాన్ని ప్రస్తావిస్తూ కొరియర్ వచ్చిందని సైబర్ నేరగాడు ఫోన్ చేసి చెప్పడం, అది తనది కాదని చెప్పి కాన్సిల్ చేసే క్రమంలో సైబర్ నేరగాడు పన్నిన వలలో పడి రూ.5లక్షలు పోగొట్టుకున్నారని తెలిపారు. ప్రజలు ఆశ, భయంతో సైబర్ నేరాలకు గురవుతు న్నారన్నారు. సైబర్ నేరాలకు గురయితే 1930 టోల్ ఫ్రీ నెంబ ర్‌కు కాల్ చేయాలని సూచించారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో..

జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబా టులో ఉంటూ చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించి, భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేశారు. సామాన్యుడికి భరోసా కలిగించేలా పోలీసింగ్ ఉంటుందన్నా రు. శాంతి భద్రతల విషయంలోనూ కఠి నంగా ఉంటామన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ, అదుపు, శాంతి భద్రతల సంర క్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. 3 క్విక్ రియాక్షన్ టీమ్స్ కేటాయించారన్నారు. అత్యవసర పరిస్థితి, చట్టవిరుద్ధ కార్యకలా పాలు సంభవి స్తే వెంటనే స్పందించేందుకు క్యూఆర్‌టీ బృం దాలు వ్యూహాత్మకంగా నివా రించడానికి కేటాయించామన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888కు తెలుపాలన్నారు.

ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

మెదక్ అర్బన్, జూలై 24: విధుల్లో నిర్లక్ష్యం వహించి, అవకతవకలకు పాల్పడ్డ ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సస్పెండ్ చేశారు. మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన ఓ కేసులో కాని స్టేబుళ్లు నీరుడి రాము, యం.రవి ఫిర్యాదుదారుడి వద్ద డబ్బులు తీసుకున్నట్లు తేలడంతో వారిని బుధవారం సస్పెండ్ చేశారు. పోలీస్ శాఖకు చెడ్డ పేరు తెచ్చేలా ఎవరూ వ్యవహరిం చకూడదని, అలా ఎవరైనా చేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

■ నిత్యావసర వస్తువులను పకడ్బందీగా నిర్వహించాలి

■ తూనికలు కొలతల అధికారులు వేయింగ్ మిషన్స్ తనిఖీ చేయాలి : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, జూలై 24 (నమస్తే తెలంగాణ): నిత్యావసర వస్తువుల సరఫరాను పకడ్బం దీగా నిర్వహించాలని పౌర సరఫరాల అధికా రులను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశిం చారు. బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పంపి ణీ చేస్తున్న పీడీఎస్ కార్డు వివరాలు, క్వాలిటీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలకు నా ణ్యమైన బియ్యం సరఫరా చేయాలని, క్షేత్ర స్థాయిలో సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. రేషన్ షాపుల్లోని వేయింగ్ మిషన్లను జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీ చేయాలని, ఎక్కడైనా తేడాలుంటే చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. ఐసీడీఎస్‌కు నా ణ్యత బియ్యం డెలివరీ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లతో నిత్యం క్వాలిటీ చెక్ చేయించా లన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, డీఎం సివిల్ సప్లయ్ హరికృష్ణ, డీఆర్డీవో శ్రీనివాసరావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి బ్రహ్మాజీ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, షెడ్యూల్డ్ కులాల అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

సరైన పత్రాలు లేని వాహనాలు కొనొద్దు: సీఐ

తూప్రాన్‌లోని బైక్ జోన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ రంగకృష్ణ, ఎస్ఐ శివానందం

తూప్రాన్, జూలై 24: పత్రాలు లేని వాహనా లను కొనొద్దని తూప్రాన్ సీఐ రంగ కృష్ణ అ న్నారు. బుధవారం పట్టణంలోని పలు బైక్ జోన్లపై ఎస్సై శివానందంతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో దాదాపు పది సెకండ్ హ్యాండ్ బండ్లు కొనే దుకాణాలు ఉన్నాయని, ఎలాం టి అనుమతులు, ద్రువపత్రాలు లేకుండా బైకుల అమ్మకాలు, కొనుగోలు చేస్తున్నారన్నా రు. బైకులు కొన్న తర్వాత ఫైనాన్స్ డబ్బులు చెల్లించకపోవడంతో వాటిని స్వాధీ నం చేసు కుని, వేరే వాళ్లకు విక్రయిస్తున్నారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి ఓనర్ పైనే రిజిస్ట్రేషన్ ఉంటోందని, దీంతో కోర్టు శిక్ష తో పాటు, రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఒరిజినల్ ఆర్సీ, ఎన్‌వోసీ, ఇన్సురెన్స్ పత్రాలు చూసిన తర్వాతే వాహనాలు కొనాలని సూచించారు.

డెంగ్యూ, మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

పాపన్నపేట పీహెచ్‌పీ పరిశీస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరాం

పాపన్నపేట, జూలై 24: డెంగ్యూ, మలేరి యాపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వై ద్యాధికారి శ్రీరాం పేర్కొన్నారు. బుధవారం ఆయన పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఈగ లు, దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందన్నా రు. దోమలతో వచ్చే వాధ్యులు ప్రబలకుం డా వర్షపు నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ప్రజలు కాచి చల్లా ర్చిన నీటిని తాగాలని సూచించారు. దవాఖాన రికార్డులను పరిశీలించారు.

అనుమతుల్లేకుండా బైక్‌ల విక్రయాలు

వెల్దుర్తిలోని శ్రీలక్ష్మీ మోటర్స్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న కొత్త, పాత బైక్‌లు

వెల్దుర్తి, జూలై 24: అనుమతులు లేకుండా బైక్‌లను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నవత హెచ్చరించారు. ఎలాంటి అను మతులు లేకుండా కొత్త బైక్‌లు, పత్రాలు లేని పాత బైక్‌లను కొనడం, విక్రయించడం చేస్తు న్నారన్న సమాచారంతో మంగళవారం రాత్రి స్థానిక శ్రీలక్ష్మీమోటర్‌లోఎస్సై తనిఖీ చేశారు. ఎలాంటి పత్రాలు లేని బైక్‌లు లభించాయి. దీంతో బుధవారం షోరూంను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శ్రీలక్ష్మీ మోటర్ షోరూం నిర్వహణకు పంచాయతీ నుంచి లైసెన్సు లేదని, కేవలం బైక్ రిపేరు, సర్వీసింగ్ కేంద్రం పేరుతో లైసెన్సు తీసుకుని కొనుగోలు, అమ్మకాలు చేపడుతున్నార న్నారు. పదిహేను రోజుల క్రితం దొంగ బైక్‌ను రూ.6 వేలకు కొని, రూ.23 వేలకు విక్రయించారు. బైక్ యజమాని పట్టుకొని శ్రీలక్ష్మీమోటర్ షోరూంకు రాగా అతడికి రూ.45 వేలు ఇచ్చి సెటిల్‌మెంట్ చేసినట్లు సమాచారం. అనుమతులు లేని షోరూం లను మూసివేయాలని ప్రజలు కోరుతు న్నారు.

బాధితులకు పునరావాసం కల్పించాలి

చిన్నశంకరంపేట, జూలై 24: ఇండ్లు కూలిన బాధితులకు పునరావాసం కల్పించాలని ఎంపీ డీవో దామోదర్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. బుధవారం ఎంపీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచించారు. వాటర్ ట్యాంకులు, మురుగు కాల్వలను శుభ్రం చేయించాలన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేసిన బీఆర్ఎస్ నాయకులు

వెల్దుర్తి, జూలై 24: వెల్దుర్తి నుంచి మెదక్ పోయే దారి పూర్తిగా ధ్వంసమైంది. మెదక్ రోడ్డులోని ఉప్పులింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, నాయకులు కృష్ణా రెడ్డి, ఖాజామొయినోద్దీన్, మైసయ్య స్థానిక కంకర క్రషర్ సహకారంతో వెల్దుర్తి నుంచి ఉప్పు లింగాపూర్ వరకు రోడ్డుపై ఉన్న గోతులను కాంక్రీట్ మిక్సర్‌తో పూడ్చివేయించారు.

విద్యుదాఘాతంతో రైతు కూలీ మృతి

లక్ష్మణ్ నాయక్ (ఫైల్)

రామాయంపేట, జూలై 24: విద్యుదా ఘాతంతో వ్యవ సాయ రైతు కూలీ మృతి చెందిన ఘటన మండలంలోని పర్వ తాపూర్ పంచాయతీ బాపనయ్య గిరిజన తండాలో బుధవారం జరిగింది. తండాకు చెందిన లంబాడి లక్ష్మణ్ నాయక్(45) ఎప్పటిలాగే కూలీ పనులకు వెళ్లాడు. వ్యవ సాయ పనులు చేస్తుండగా విద్యుత్ తీగలు పొలంలో తెగిపడి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ రూరల్, జూలై 24: రైతుబీమా కోసం ఈ నెల 30వతేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఏవో శ్రీనివాస్ తెలిపారు. జూన్ 28వ వరకు పట్టాపాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబీమాకు చేసుకోవా లని, మెదక్ వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

చర్చించి.... పరిష్కరించి..

శివ్వంపేట, జూలై 24: బిజిలీపూర్ గ్రామం లో దుర్గమ్మదేవి ఆలయ దారి సమస్యపై గ్రామపెద్దలు, పట్టాదారులతో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎస్సై మహిపాల్‌రెడ్డి సమ క్షంలో బుధవారం చర్చించి, పరిష్కరించా రు. ఆలయానికి 30 ఫీట్ల రోడ్డుతో పాటు చుట్టూ 30 ఫీట్లు కేటాయిస్తామని రైతులు ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారమైంది.

ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ కేటగిరీలతోనే భర్తీ చేయాలి

మెదక్ రూరల్, జూలై 24: మిగిలిన పోస్టు ల్లో ఏర్పడిన ఖాళీల్లో మళ్లీ ఎస్సీ, ఎస్టీ, పీహె చ్‌సీ కేటగిరి వారితోనే భర్తీ చేయాలని ఎస్ టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు కోరారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాధాకిషన్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. నాయకులు శివయ్య, అర్జున్, సురేందర్ ఉన్నారు.

నిజాంపేటలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

నిజాంపేట, జూలై24: బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహిం చారు. కార్యక్రమంలో నందారెడ్డి, మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమార్, నాయకులు జాల పోచయ్య, సిద్ధిరాంరెడ్డి, నవీన్, స్వామి, బాబు పాల్గొన్నారు.

సుతారిపల్లిలో వైద్య బృందం పరిశీలన

రామాయంపేట, జూలై 24: సుతారిపల్లిలో వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా మలేరియా అసి స్టెంట్ డాక్టర్ విజయేందర్, డి.ధర్మారం వైద్యురాలు హరిప్రియ తెలిపారు. సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు వైద్య బృందం బుధవారం అవగాహన కల్పించింది.

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదే మనగా నా క్లయింట్ తాళ్ళ మహేష్ గౌడ్ అలియాస్ తాళ్ళ మహేష్ తండ్రి తాళ్ళ వెంకటేష్, కొత్తపల్లి గ్రామం, పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా, ప్రస్తుత నివాసం: రాఘవేంద్రనగర్ కాలనీ, మేడ్చల్ మున్సిపాలిటీ, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వారు SRO రామాయంపేట వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 09 ఆఫ్ 2021, తేది: 02.01.2021 క్రింద అతని భార్య తాళ్ళ రజిత పేరున అతను కష్టపడి సంపాదించిన సొమ్ముతో, మెదక్ జిల్లా, నార్సింగి మండలం, నార్సింగి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల 191 చ.గజాలు విస్తీర్ణం, నం. 1-34/3 కలిగిన ఇంటి ప్లాట్‌ను కొనుగోలు చేశారు. నా క్లయింట్ మేడ్చల్ వద్ద II అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ సమక్షంలో డైవర్స్ పిటిషన్ FCOP నం. 170 ఆఫ్ 2024 దాఖలు చేశారు, అది విచారణ నిమిత్తం పెండింగ్‌లో ఉన్నది. ఇప్పుడు దానిని అనుమతిగా చేసుకొని తాళ్ళ రజిత పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుటకు ఆమెకు ఎలాంటి హక్కు లేదు. అందువల్ల ఆమెతో ఏవిధమైన సేల్ డీడ్, అమ్మకం ఒప్పందం లేదా ఏవిధమైన లావాదేవీ కుదుర్చుకోరాదని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది/ హెచ్చరించడమైనది, లేనిచో మీరు ఆమెతో కలిసి కుట్రపన్నారని భావించబడును మరియు నా క్లయింట్ న్యాయస్థాన సమక్షంలో తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

సం/- పి. పవన్ కుమార్, BA, L.L.M.Merc.Law
అడ్వకేట్, గ్రౌండ్‌ఫ్లోర్ # G-2, గణేష్ నిలయం, సివిల్ కోర్ట్ కాంప్లెక్స్ ప్రక్కన, మేడ్చల్, సెల్: 9948291871

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124

WANTED

★ బ్యాంకు బ్యాలన్స్ '0' చూపిస్తుందా? ఐతే మీ చేతుల్లోనే ఉంది బ్యాలెన్స్‌ను పెంచుకొనే చిట్కా. వెంటనే కాల్ చేయండి. స్త్రీ/పులు నో ఏజ్ లిమిట్. సంప్ర: 8919302962, 7702925337.
NT-339541

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.